మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం

## సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె ఉధృతం

రామగిరి, డిసెంబర్ 14: తమ సమస్యలు పరిష్కరించాలని, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 5వ రోజు కొనసాగింది. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరాన్ని వివిధ సంఘాలు, పార్టీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుమేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మద్దతులు తెలిపిన వారిలో సంఘం జిల్లా మాజీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నల పరాజు సైదులు, నాయకులు సీహెచ్.లక్ష్మీనారాయణ, మధు, శేఖర్, సైదులు ఉన్నారు. సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల పెండింగ్ డీఏ, పీఆర్‌సీని ప్రకటించాలి

- పెన్షనర్ల సంఘం జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీశైలం

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి శ్రీశైలం

రామగిరి, డిసెంబర్ 14: పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 4డీఏలు, పీఆర్‌సీతోపాటు నగదు రహిత హెల్త్‌కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో సంఘం నల్లగొండ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్‌పై శ్రద్ధ తీసుకొని తక్షణమే తమ అపరిష్కృతమైన సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ నెలలో పుట్టినరోజు జరుపుకొన్న 30 మంది పెన్షనర్స్‌ను సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవసుదేవ్, యూనిట్ బాధ్యులు కేశవాచారి, ముత్యాల కృష్ణయ్య, సుధాకర్, రంగయ్య, చక్రపాణి, మహ్మద్ హుస్సేన్, గోపాల్‌రెడ్డి, ఆజం అలీ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రభుత్వంలో చలనం

**బీఆర్ఎస్‌వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ**

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 14 : బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం వచ్చిందని బీఆర్ఎస్‌వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో పలువురు విద్యార్థులు అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

**నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.,**
**ముఖ్య కార్యాలయము - నల్లగొండ.**

**అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్లు తెరుచుటకు తుది ప్రకటన**

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా! ది. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఈ క్రింద తెలుపబడిన బ్రాంచిలలో ఖాతాదారులకు సంబంధించిన "సేఫ్ డిపాజిట్" లాకర్స్‌పై గత మూడు (3) సంవత్సరాలు పైబడి అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్స్ అన్నింటిని బ్యాంకు వారి లాకర్స్ పాలసీ నియమ నిబంధనల ప్రకారం నోటీసు పంపించినా స్పందించని ఖాతాదారుల లాకర్స్‌ను బ్యాంకు ఉన్నతాధికారుల సమక్షంలో తెరువబడునని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**లాకర్స్ అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్ సభ్యులు వివరాలు :**

| క్ర.సం. | ఖాతాదారుని పేరు చిరునామా | లాకర్ సంఖ్య | బ్రాంచి పేరు |
|---|---|---|---|
| 1) | శ్రీ వి. కమలాకర్, తం. చక్రవర్తి, నెహ్రూగంజ్, నల్లగొండ. | A/33 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 2) | శ్రీ కె. పుష్పగిరి, M/s. లక్ష్మీగణపతి వర్క్స్, సిమెంట్ రోడ్, నల్లగొండ. | A/49 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 3) | శ్రీ ఎన్. భిక్షమయ్య, నల్లగొండ. | A/54 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 4) | శ్రీ జి. యోగేశ్వర్ రావు, నల్లగొండ. | A/68 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 5) | శ్రీ ఎస్. నందయ్య, క్వార్టర్ నెం. 16, మున్సిపల్ క్వార్టర్స్, నల్లగొండ. | A/84 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 6) | శ్రీ మిర్యాల శ్రీనివాసులు, తం. రాములు, మునుగోడు. | B/35 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 7) | శ్రీ యం. రామకృష్ణారావు, తం. నర్సింహ్మ, శాంతినగర్, నల్లగొండ. | B/75 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 8) | శ్రీ పి. ఎలమంద, తం. రామబ్రహ్మం నారాయణ కాలనీ, పెద్దబండ, నల్లగొండ. | D/13 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 9) | శ్రీ బి. నరేష్, గ్రా॥ దుగ్యాల, మం॥ పి.ఏ.పల్లి. | D/70 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 10) | శ్రీ యం.డి.అబ్దుల్ గఫార్, తం.యం.డి.జాన్, బొట్టుగూడ, నల్లగొండ. | D/33 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 11) | శ్రీమతి వి. సంధ్యారాణి, భ. రామకృష్ణ, ఆర్.టి.సి.కాలనీ, నల్లగొండ. | D/42 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 12) | శ్రీ టి. వెంకటరెడ్డి, సిద్దార్థ కాలనీ, డివికె రోడ్, నల్లగొండ. | D/77 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 13) | శ్రీ ఎస్. శ్రీనాథ్, శివాజీనగర్, నల్లగొండ. | E/77 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 14) | శ్రీ ఎన్. కిషోర్, శివాజీనగర్, నల్లగొండ. | E/78 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 15) | శ్రీ యం.డి.అబ్దుల్ గఫార్ | F/34 | ప్రధాన కార్యాలయము, నల్లగొండ. |
| 16) | శ్రీ భాజా షౌకత్ అలీ, తం. రహత్ అలీ, దేవరకొండ | 7 | దేవరకొండ |
| 17) | శ్రీ ఏరెల్ల వెంకటనారాయణ రెడ్డి, తం.లచ్చిరెడ్డి, పి.ఏ.పల్లి. | 31 | దేవరకొండ |
| 18) | శ్రీ యం.డి. రహీమ్, తం.ఉస్మాన్ అలీ, దేవరకొండ | 34 | దేవరకొండ |
| 19) | శ్రీ మందన తులసీరాం సింగ్, తం.కిషన్ సింగ్, దేవరకొండ. | 35 | దేవరకొండ |
| 20) | శ్రీ అంకం రాములు, తం.యాదగిరి, చింతపల్లి. | 44 | దేవరకొండ |
| 21) | శ్రీ బొడ్లేపల్లి నాగార్జున రాజు, తం.వెంకట్‌రాజు, దేవరకొండ. | 47 | దేవరకొండ |
| 22) | శ్రీ డి. జనార్దన్‌రావు, తం.హనుమంతరావు, దేవరకొండ. | 55 | దేవరకొండ |
| 23) | శ్రీ మంచికంటి నాగేశ్వర్‌రావు, తం. సత్యనారాయణ, హుజూర్‌నగర్. | 18 | హుజూర్‌నగర్ |
| 24) | శ్రీ మద్దురి వెంకట్‌రెడ్డి, తం. సీతారాంరెడ్డి, హుజూర్‌నగర్ | 67 | హుజూర్‌నగర్ |
| 25) | శ్రీ దయానందం మరియు శ్రీమతి సరోజని, నాగార్జునసాగర్, మిర్యాలగూడ. | A/12 | మిర్యాలగూడ |
| 26) | శ్రీమతి యేడోజు నీరజ, భ. పాండురంగాచారి, పాత బస్టాండ్, మోత్కూరు. | 46 | మోత్కూరు |
| 27) | శ్రీ ఇమ్మడి వెంకటేశ్వర్లు, తం. రామయ్య, మునగాల | 129 | మునగాల |
| 28) | శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, బరాఖత్‌గూడెం, మునగాల | 114 | మునగాల |

పైన తెలిపిన లాకర్స్ తెరువబడు తేది. 31-12-2024

తేది. 14-12-2024 సం/- ఆర్.శంకర్‌రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, డిసిసి బ్యాంక్, నల్లగొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**నటినటులు కావలెను**
షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటినటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-

**RENT COMMERCIAL**
★More Super Market Complex, 2nd Floor, 3800 Sft. with Lift Facility, Steps & Roads Front, Backside, Hyderabad Road Nalgonda, Cellar Parking. 9848432286.
NT-1620

**WANTED**
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

**HOUSE FOR SALE**
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుకట్ట : 9182777630

## మాయిశ్చర్ వచ్చేదెప్పుడు.. వడ్లు కొనేదెప్పుడు?

- ఐకేపీ కేంద్రాల్లో రోజుల తరబడిగా ఎదురుచూస్తున్న రైతులు

దామరచర్ల ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం

దామరచర్ల, డిసెంబర్ 14 : వానకాలం సీజన్ పూర్తయి యాసంగి పంటల సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నా.. ఇప్పటికీ వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉంది. వానకాలం పంటను అమ్మి వచ్చిన డబ్బులతో అప్పులు తీర్చి, యాసంగి పంటల పెట్టుబడికి అవుతాయనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. మండలంలోని కల్లేపల్లి, నర్సాపురం, వాచ్యాతండా, బొల్లిగుట్టతండా, దామరచర్ల తదితర గ్రామాల వరి ధాన్యాన్ని మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రంలో పోశారు. ఆ కేంద్రంలో వేలాది బస్తాల ధాన్యం నిల్వ ఉంది. తుపాన్ ప్రభావంతో ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పట్టాలు కప్పుకొంటూ ధాన్యాన్ని కాపాడుకోవడానికి తిప్పలు పడుతున్నారు. ధాన్యం కాంటా వేయాలంటే మాయిశ్చర్ 17 రావాలి. కానీ.. ఉదయం మంచు కురువడం, ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో మాయిశ్చర్ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశుల వద్ద రోజుల తరబడి కాపలా కాస్తున్నామని, తుపాన్ హెచ్చరికలతో రాశులను తిరగేయడంతోనే సరిపోతుందని రైతులు పేర్కొంటున్నారు. మాయిశ్చర్ సంగతి దేవడెరుగు.. ధాన్యం తడిస్తే పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే

బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, డిసెంబర్14 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మునుగోడు నుంచి ఏర్పాటు చేసిన ఆరు కొత్త బస్సు సర్వీసులను శనివారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తానే స్వయంగా బస్సు నడిపారు. ఆరు బస్సు సర్వీసులను మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి, డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథ్, ఏఎం హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్

## రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

- బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సురేశ్

నల్లగొండ రూరల్, డిసెంబర్ 14 : రాజ్యాధికారం కోసం ఇంటికొకరు ఉద్యమించాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాధికారం కోసం బీసీలు చేస్తున్నది ధర్మ పోరాటమన్నారు. అట్టడుగు వర్గాలు, బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందన్నారు. బీసీలు సమర్థవంతమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ, పార్లమెంట్‌లో బీసీలు లేకపోవడం వల్లే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు జెల్లా మార్కండేయ, బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్‌గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గండి వీరేందర్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, కన్వీనర్ లింగపల్లి చిరంజీవి, నూనె వెంకటస్వామి,

తండు సైదులుగౌడ్, రఫీ, పంతులు, మధుబాబు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 22న పుడమి పుత్ర అవార్డులు

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న గాంధీగ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, నిర్వాహకులు

రామగిరి, డిసెంబర్ 14: రైతులను ప్రోత్సహించడంతో పాటు సుస్థిర వ్యవసాయంపై చైతన్యం కలిగించేందుకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈ నెల 22న యాదగిరిగుట్టలో ఆదర్శరైతులకు సుస్థిర విజ్ఞాన సదస్సుతో పాటు 'పుడమి పుత్ర అవార్డు'ల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, రైతు సదస్సు కన్వీనర్ పడమటి పావని తెలిపారు. శనివారం సాయంత్రం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి సారధ్యంలో యాదగిరిగుట్టలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించే రైతు సదస్సులో దేశంలోని 10 రాష్ట్రాల నుంచి 115 మంది సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు, ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు 500 ఫీట్ల ఎత్తైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కాబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొననున్నట్లు తెలిపారు. సమావేశంలో గాంధీగ్లోబల్ ఫ్యామిలీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెరుగు మధు, రాష్ట్ర క్రీడాల విభాగం కన్వీనర్ బొమ్మపాల గిరిబాబు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మాటూరి అశోక్, కొత్త బాలరాజు, యానాల అనిత, అజీజ్, జ్యోతి, వెంకట్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని సబ్‌కలెక్టర్‌కు వినతి

సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న తాళ్లగడ్డ వాసులు

మిర్యాలగూడ, డిసెంబర్ 14: పట్టణంలోని తాళ్లగడ్డ శివారులో గల సర్వే నం. 60, 61లో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు బాధితులు శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ సర్వే నం.60, 61లో తాము గత 5 సంవత్సరాల క్రితం ఇండ్ల స్థలాలను కొనుగోలు చేశామని, ఆయా సర్వే నంబర్లలో ప్రభుత్వ భూమి ఉందని అధికారులు ప్రకటించే వరకు తమకు తెలియదని పేర్కొన్నారు. తాము నిరుపేదలమని, బతుకుదెరువు కోసం మిర్యాలగూడకు వచ్చి సొంతంగా ఇండ్లను నిర్మించుకునేందుకు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అధికారులు ఈ విషయమై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గౌరి, రమేశ్, మల్లయ్య, జానిపాషా, నాగరాజు, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, సైదులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, డిసెంబర్ 14: టీజీపీఎస్‌సీ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రూప్-2 పరీక్షలకు 7,942 మంది అభ్యర్థులు హాజరు కానుండగా మొత్తం 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో పరీక్ష పత్రాల కోసం స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, అబ్జర్వర్లను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియమించినట్లు చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, కేంద్రాల్లో అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా తాసీల్దార్లు వ్యవహరిస్తారని చెప్పారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు ఉన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

వేములపల్లి, డిసెంబర్ 14: ఈ నెల 12న దామరచర్ల మండలం బొల్లిగుట్టతండాకు చెందిన లావూరి శివ మండల కేంద్రంలోని సాగర్ ఎడమకాల్వలో దూకి గల్లంతయ్యాడు. అతడి మృతదేహం శనివారం లభ్యమైనట్లు వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని సూర్యాపేట జిల్లా పొనుగోడు చెరువులో గుర్తించగా వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## చిట్యాల రైల్వే స్టేషన్ వద్ద వ్యక్తి మృతదేహం

- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

చిట్యాల, డిసెంబర్ 14 : చిట్యాల రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో శనివారం వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం గొంతు కోసి ఉండటం, పక్కన గుళికల మందు సీసా లభించటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లికి చెందిన రామగిరి శ్రీనివాస వరప్రసాద్ (60) జగిత్యాలలో రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ క్వాలిటీ కంట్రోలర్‌గా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నాడు. పిల్లల చదువులు, ఇతర అవసరాల కోసం అప్పులు చేశాడు. కేతేపల్లిలోని తన వ్యవసాయ భూమి కౌలు డబ్బులు తీసుకువస్తానని ఇంట్లో చెప్పి ఈ నెల 13న ఉదయం బయల్దేరాడు. కానీ ఆ రోజు ఇంటికి రాలేదు. శనివారం ఉదయం చిట్యాలలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో వరప్రసాద్ మృతి చెంది ఉన్నట్లు అతడి కుమారుడికి సమాచారం వచ్చింది. వరప్రసాద్ మృతదేహం ఎడమ వైపు పురుగుల మందు సీసా, కుడి వైపున కత్తి పడి ఉన్నాయి. అతడి గొంతు కోసి ఉన్నది. ఘటనా స్థలాన్ని నార్కట్‌పల్లి, చండూరు సీఐలు నాగరాజు, వెంకట్ సందర్శించారు. క్లూస్ టీం, డ్యాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు. మృతుడి భార్య రుక్మిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ప్రతిభా పోటీలు

చిట్యాల, డిసెంబర్ 14 : మండలంలోని పెద్దకాపర్తి, ఉరుమడ్ల గ్రామాల్లోని హాస్టళ్లలో శనివారం విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి బహుమతులను అందించారు. యూనిఫామ్ డైట్ ప్రోగ్రాంను ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. మెయిన్ రోడ్డు నుంచి హాస్టల్ వరకు రోడ్డు సదుపాయం కల్పించాలని విద్యార్థులు అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఎంఈఓ సైదానాయక్, డిప్యూటీ తాసీల్దార్ విజయ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నార్కట్‌పల్లి, డిసెంబర్14 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతీ రావు పూలే బీసీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. డైట్ చార్జ్‌ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులను నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ తాగు నీరందించేందుకు కృషి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నందికొండ : ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా/నందికొండ, డిశంబర్ 14 : మున్సిపాలిటీల్లోని ప్రతి ఇంటికీ తాగునీటిని అందించేందుకు కృషి చేస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అమృత్ 2.0 పథకం కింద హాలియా, నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం అమృత్ పథకం కింద రూ.15 కోట్లు విడుదలయ్యాయని, వాటిలో ట్యాంక్‌తో పాటు పైప్‌లైన్లు వేయనున్నట్లు చెప్పారు. నందికొండలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. పైలాన్‌కాలనీ పిల్లర్ నుంచి జెన్‌కో వరకు రోడ్డు విస్తరణను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడవల్లి అనుపమానరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, వర్రా వెంకట్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, జూపల్లి శ్రీనివాస్, గౌని రాజారమేశ్, చెరుపల్లి ముత్యాలు, నందికొండలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అన్నపూర్ణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదరించాలి

- చేనేత హస్తకళా ప్రదర్శనలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

రామగిరి, డిసెంబర్ 14: చేనేత హస్తకళను, కళాకారులను ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నల్లగొండలోని టీటీడీ కల్యాణమండప